ఆంధ్రభూమి



కర్నూలు

గురువారం జనవరి 31, 2013 కర్నూలు 8 పేజీలు

# విద్యార్థులు పోటీతత్వాన్ని ఎదుర్కోవాలి

కర్నూలు ఓల్డ్‌సిటీ, జనవరి 30: విద్యార్థులలో భావవ్యక్తీకరణ నైపుణ్యాలు అలవరుచుటకు క్రియ లర్నింగ్ స్టూడియో విద్యా విధానం ఎంతో ఉపయోగపడుతుందని డిఆర్‌డిఓ మాజీ డైరెక్టర్ జయంతి అన్నారు. బుధవారం స్థానిక కొత్తపేటలోని శ్రీ లక్ష్మి పాఠశాలలో క్రియ లర్నింగ్ స్టూడియో విధానాన్ని డిఆర్‌డిఓ మాజీ డైరెక్టర్ జయంతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి విద్యారంగంలో పోటీతత్వాన్ని ఎదుర్కొనేందుకు విద్యార్థులకు ఈ క్రియ లర్నింగ్ స్టూడియో ఎంతోగానో ఉపయోగపడుతుందని తెలిపారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధవీలత మాట్లాడుతూ ఇరవై ఏళ్ళ నుండి తమ పాఠశాల విద్యార్థులు అన్ని రంగాలలో ముందంజలో ఉన్నారని అన్నారు. తమ విద్యాసంస్థల్లో విద్యా ప్రణాళికలను మరింత మెరుగు పరిచేందుకు వెంకటరమణ కాలనీలో తమ పాఠశాలలో లర్మింగ్ స్టూడియోను అమలు చేస్తున్నందుకు గర్విస్తున్నామని అన్నారు. విద్యార్థులు సులువుగా పాఠ్యాంశాలను అర్థం చేసుకోవడానికి ఈ విధానం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. దీని ద్వారా భవిష్యత్తులో విద్యార్తులు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని తెలిపారు. మహా నగరాల్లో అందిస్తున్న విద్యకు దీటుగా మా విద్యాసంస్థలు నిరంతరం కృషి చేస్తున్నాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



క్రియ లర్నింగ్ స్టూడియోను ప్రారంభిస్తున్న జయంతి తదితరులు